హైదరాబాద్ వార్త





## విహంగ వీక్షణం

దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్





దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా యువ పైలెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌లో 213 మంది యువ పైలట్లు సైనిక విన్యాసాలు చేశారు. వీరితోపాటు ఇతర దేశాల సైనికాధికారులు విన్యాసాల్లో పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లకు రాజ్‌నాథ్‌సింగ్ శుభాకాంక్షలు తెలిపారు.

(ప్రభాతవార్త - హైదరాబాద్)

# చెరువు చిన్నబోయింది



**చేయాల్సినవి ఇవీ..**

- చెరువులు, కుంటలను కాబ్జా చేస్తున్న అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
- ప్రతి జలాశయానికి ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించి పటిష్ట రక్షణ కంచె ఏర్పాటు చేయాలి.
- ఆయా జలాశయాల చుట్టూ పటిష్టమైన కట్టలు ఏర్పాటు చేయాలి.
- జలాశయాల చుట్టూ పెద్ద ఎత్తున హరితాహారం చేపట్టాలి.
- ప్రతి జలాశయం పరిరక్షణకు స్థానికులతో కమిటీని ఏర్పాటు చేయాలి.
- ఇప్పటికే అక్రమార్కుల చెరువులో ఉన్న భూములను రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకోవాలి.

హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త : మహానగరంలో చెరువులు, కుంటలకు పట్టణీకరణ శాపంగా పరిణమిస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డుకు లోపలున్న సుమారు 3,500 చెరువులు, కుంటల విస్తీర్ణం భారీగా తగ్గుముఖం పడుతోంది. ఆయా జలవనరులకు సంబంధించిన భూములు కబ్జాకు గురవడం, ఎఫ్‌టీఎల్‌కు ఆనుకొనే విల్లాలు, రియల్ వెంచర్లు, బహుళ అంతస్తుల భవంతులు వెలియడంతో విలువైన జలాశయాల విస్తీర్ణం తగ్గుముఖం పట్టి రోజురోజుకూ చిన్నబోతున్నాయి. విలువైన జలవనరులు ఇలా అన్యాక్రాంతం కావడంపై పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఔటర్‌కు లోపల చిన్న పెద్ద చెరువులు, కుంటల సంఖ్య 3,500 కాగా..వీటి విస్తీర్ణం 2005లో సుమారు 30,978 ఎకరాలుగా ఉండేది. ఆ తర్వాత రియల్ రంగం పురోగమించడం, పొరుగు రాష్ట్రాలు, దేశాల నుంచి ఉద్యోగాలు, వ్యాపారాల కోసం సిటీకి వలసలు అధికమవడంతో శివార్లలో రియల్ రంగం జోరందుతుంది. ఇదే క్రమంలో అక్రమార్కుల కన్ను విలువైన జలాశయాలపై పడింది. జీవో 111 పరిధిలో ఉన్న గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిబంధనలకు విరుద్ధంగా విల్లాలు, రియల్ వెంచర్లు, వాణిజ్య స్థలాలు బహుళ అంతస్తుల భవంతులు వెలిసి ఒకప్పుడు పచ్చటి పంట పొలాలు, నిండుకుండలను తలపించే చెరువులు, కుంటలతో కళకళలాడిన ప్రాంతాలు ఇప్పుడు కాంక్రీట్ మహారణ్యంగా దర్శనమిస్తున్నాయి. దీంతో ఆయా జలవనరుల విస్తీర్ణం ఇప్పుడు గణనీయంగా తగ్గుముఖం పట్టి 5641 ఎకరాలకు చేరడం ఆందోళన కలిగిస్తోంది. అంటే గత 13 ఏళ్ళ కాలంలో సుమారు 80 శాతం మేర వీటి విస్తీర్ణం తగ్గుముఖం పట్టడం గమనార్హం. ఇందుకు పట్టణీకరణ ప్రభావం ఒక కారణమైతే రెవె న్యూ, పంచాయతీరాజ్, చిన్ననీటి పారుదలశాఖల నిర్లక్ష్యం మరో కారణంగా ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

నిజాంపేట్, రామంతాపూర్, కోర్‌సిటీ శివార్ల ప్రాంతమేదైనా సరే భారీ వర్షాలు కురిస్తే చాలు చెరువులు, కుంటలకు ఆనుకొని ఉన్న సముదాయాల్లో నివాసితులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బతకాల్సిందే. జలాశయాల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న అపార్ట్‌మెంట్లు, కాలనీల్లోకి చెరువులు తరలిరావడం మనం చేస్తున్నదే. దీనికి ప్రధాన కారణం జలాశయాల గర్భంలోకి నివాస సముదాయాలు చేరడమేనన్నది నిపుణుల మాట. పరిస్థితి తీవ్రంగా ఉన్నా సంబంధిత సర్కారు విభాగాలు కళ్ళు తెరవకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు మహానగరంలో వర్షం కురిసినపుడు నీరు సాఫీగా వెళ్ళే మార్గం లేకపోవడం, వరదనీటి కాల్వల్లో పేరుకుపోయిన భవన నిర్మాణ వ్యర్థాలు, వర్షపునీటిని పీల్చుకునే ఏర్పాట్లు లేకపోవడం. చెరువు భూముల్లో భవనాల నిర్మాణం వంటి అంశాలే దీనికి కారణమని గుర్తించారు. సమస్యను పరిష్కరించేందుకు నగరంలో వరద నీటి కాలువల అధ్యయనం, తీసుకోవాల్సిన చర్యలపై కిర్లోస్కర్ కన్సల్టెంట్స్‌కు బాధ్యత అప్పగించారు. కాని ఆ నివేదిక నేటికి అమలుకు నోచుకోకపోవడం గమనార్హం. నగరంలోని బుల్కాపూర్ నాలా, కూకట్‌పల్లి నాలా, ముర్కి నాలా, పికెట్ నాలా, ఎర్రమంజిల్ నాలా, బంజారాహిల్స్ నాలా, ఎల్లారెడ్డిగూడ నాలా, పంజాగుట్ట నాలా, యూసుఫ్‌గూడ నాలా, నాగమయ్యకుంట నాలా, కళాసిగూడ నాలా, ఇందిరాపార్కు నాల, హుస్సేన్‌సాగర్ వరదనీటి కాలువ, మూసి నది ఇరువైపుల ప్రక్షాళన అరకొరగా సాగడం, అక్రమణలకు గురవడంతో వాటికి ఆనుకొని ఉన్న బస్తీలు, కాలనీవాసులు దినదిన గండంగా కాలం గడుపుతున్నారు.

## జలమండలి కొత్త ఎండిగా సుదర్శన్‌రెడ్డి

**పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతిపై దానకిషోర్**

**బోర్డు చరిత్రంలో సుదీర్ఘకాలం పనిచేసిన ఎండిగా దానకిషోర్ రికార్డు**



హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త : జలమండలికి కొత్త ఎండి రానున్నారు. ఆదివారం జరిగిన ఐఏఎస్ బదిలీలలో సుదర్శన్‌రెడ్డిని జలమండలి కొత్త ఎండిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జలమండలిలో పనిచేస్తున్న దానకిషోర్ బదిలీ అయ్యారు. పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతిపై వెళ్లనున్నారు. అదేవిధంగా హెచ్‌ఎండిఎ, సిడిఎంఎ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. 1996 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దానకిషోర్ 2016 ఏప్రిల్‌న జలమండలి ఎండిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి 2023 డిసెంబరు 17వ తేది వరకు ఎండిగా కొనసాగారు. జలమండలి చరిత్రలో సుదీర్ఘకాలం పనిచేసిన ఎండిగా రికార్డు సృష్టించారు. ఐటి, రెవెన్యూ, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు తీసుకుని వచ్చారు. నగర ప్రజలకు వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకున్నారు. నగరంలో 100శాతం మురుగు శుద్ధిచేయాలనే సంకల్పంతో ఎస్‌టిపిలు, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దానకిషోర్ బోర్డులో తనదైన శైలిలో పని చేశారు. ఎన్నో అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్నారు. హడ్కో నుంచి రూ.1900కోట్ల రుణాలు, రూపాయికే నల్లాకనక్షన్, ఓటిఎస్ పతకాలు కీలకమైనవి.

# వణికిస్తోన్న చలి!

- ➡ నగరంలో తీవ్రమైన చలి.. పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ➡ ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, పిల్లలు



హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త : చలిగాలుల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. నగరంపై చలిపులి పంజా విసురుతోంది. చలితీవ్రత నగరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. రోజు రోజుకు పగటిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పూట మంచు విపరీతంగా కమ్ముకోవడంతో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతూన్నరు. గడిచిన వారం రోజుల నుంచి నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకి తగ్గుతున్నాయి. సగటున 14 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతూన్నయి. కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 13 డిగ్రీల వరకు నమోదు అవుతుండటంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీంతో వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఆస్తమా రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఉదయం తొమ్మిది గంటలు దాటినా..మంచు తగ్గడం లేదు. ప్రజలు బయటకు రావాలంటేనే భయపడపోతున్నారు. నగరంలో చలిగాలులు విపతీరతంగా వీస్తున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో 14 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 14.5, పటాన్‌చెరులో 14.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు అయింది. దీంతో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులను ఎక్కువగా ఎదుర్కొంటూన్నరు. అనేక మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. సాయంత్రం అయిందంటే చాలు చేతులు బిగుసుకుపోతున్నాయి. బమయట అడుగుపెడదామంటే జనం బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడపోతున్నాయి. ఆ సమయంలో ఏదైనా ఆత్యవసరం ఉంటే తప్ప ప్రజలు బయటకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. ఔటర్ రింగ్‌రోడ్‌లో వెళ్లే వాహనదారులు మార్గం కనిపించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎదురుగా ఏం వస్తుందో తెలియని పరిస్థితి కొందరైతే రోడ్లపై చలి మంటలు కాగుతూ సేద తీరే క్రపయత్నం చేస్తున్నారు. స్వెట్టర్లు వేసుకుంటే తప్ప బయటకు రాలేని పరిస్తిఈతి. వృద్ధులు, చిన్నారులు, చలి, పొగ మంచులో బయటకు వెళ్లొద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. మూడు పూటలా వేడివేడి ఆహార పదార్థాలనే తినాలంటున్నారు. ఇక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవసరం ఉందని అందని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు.



## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవేర్‌నెస్ ర్యాలీ

చార్మినార్, డిసెంబరు 17 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురలో స్థానిక పారా మెడికల్, ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవేర్ నెస్ ర్యాలీని నిర్వహించారు. బహదూర్‌పుర చౌరస్తా నుంచి కిషన్‌బాగ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ డి.ఐ.శ్రీశైలం, పారా మెడికల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ మహ్మద్ సాజిద్ అలీ, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



348 మర్‌టోడియం 9వ సిఖ్‌గురు విశాల్ కీర్తన్ దర్బార్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లోని చిలుకలగూడ సీతాఫల్ మండి ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. (ప్రభాతవార్త - కంటోన్మెంట్)

## కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో అయప్ప స్వామి మహాపడి పూజ

హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త: కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఆదివారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ప్రతి ఏడాది జి.కిషన్‌రెడ్డి అయ్యప్ప పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగానే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేలాది మంది భక్తులు, అయ్యప్పలు ఈ మహాపడి పూజలో పాల్గొన్నారు. ఒక్క హైదరాబాద్ నగరం నుంచే కాకుండా శివారు ప్రాంతాల నుంచి భక్తులు, అయ్యప్పలు విచ్చేశారు. పూజా కార్యక్రమాలో కిషన్‌రెడ్డితోపాటు ఆయన సతిమణి కావ్యాకిషన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు డా.కె.లక్ష్మణ్, బండి సంజయ్, ఎమ్మెల్యే రాజాసింగ్, బిజెపి నేతలు డికె అరుణ, మురళీధర్‌రావు, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, సి.కృష్ణయాదవ్, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమ్‌సింగ్‌రాథోడ్, గీతామూర్తి,



**అయ్యప్ప స్వామి ఊరేగింపులో పాల్గొన్న కిషన్‌రెడ్డి, కావ్యారెడ్డి, బూర్గుల శ్యాంసుందర్‌రెడ్డి, గౌతంరావు తదితరులు**

బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, గౌతంరావు, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, మాల మహానాడు నాయకుడు దీపక్‌కుమార్ తదితరులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పస్వామి ఊరేగింపు కార్యక్రమంగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తీర్థ ప్రసాద, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి కేరళలోని అయ్యప్ప స్వామి దేవాలయంకు లక్షలాది మంది భక్తులు వస్తున్నారని, వారు ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, చాలా మంది భక్తులు ఫోన్‌లు చేసి చెప్పడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయడం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికిన కేరళ సిఎం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి భక్తుల సమస్యలు పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నుంచి ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్న చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సిద్దంగా ఉన్నారని ఆయన చెప్పారు.

## ఆడుకుంటున్న బాలుడిపై కుక్కదాడి

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : బోరబండలోని సుల్తాన్ నగర్‌లో మూడో తరగతి చదువుతున్న బాలుడిపై కుక్క దాడి చేసింది. తన స్నేహితులతో కలిసి ఆడుకుంటున్న ఆ బాలునిపై పక్కింటి నుంచి వచ్చిన కుక్క ఒకసారిగా పిల్లలపైకి రావడంతో పిల్లలు పరుగులు తీశారు. ఈ క్రమంలో ఓ బాలుడిని కుక్క కరవగా, వెంటనే స్పందించిన స్థానికులు ఆ బాలున్ని హాస్పిటల్‌కి తరలించారు. బాలుడి కుటుంబ సభ్యులు కుక్క యజమానిపై ఫిర్యాదు చేయగా, బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు ఢీకొని మహిళ మృతి

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : బంజారాహిల్స్ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వద్ద ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న మహిళను బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పార్కు హయత్ హోటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా ఆమె పనిచేస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతురాలు చంద్రకళ వనస్థలిపురంకు చెందిన మహిళగా గుర్తించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

## నేడు రాష్ట్రపతి పర్యటన.. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శీతాకాల విడిదికి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి రానున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో నగరంలో సోమవారం ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసులు తెలిపారు. ఈనెల 18న సోమవారం సాయంత్రం 6.25 గంటలకు రక్షణ శాఖ పరిధిలోని హాకీంపేట వైమానిక దళ శిక్షణ కేంద్రానికి రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో చేరుకుంటారు. అక్కడి నుంచి బొల్లారం నిలయంలోకి 7 గంటలకు ప్రవేశించనున్నారు. ఆయా మార్గాల్లో రాష్ట్రపతి కాన్వాయ్‌కు సంబంధించి అధికారులు ఇప్పటికే రిహార్సల్ నిర్వహించారు. సైబరాబాద్ సీపీ ఏకే మహంతి ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు. రహదారికి ఇరువైపులా ఉన్న నివాసాలపై ఇప్పటికే పోలీస్, ఇంటిలిజెన్స్ సిబ్బంది నిఘా ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి విడిది కాలంలో లోతుకుంట నుంచి ఆంక్షలు అమలు చేయనున్నారు. సోమవారం సాయంత్రం హాకీంపేట విమానాశ్రయం నుంచి వై జంక్షన్, బొల్లారం జంక్షన్, నేవీ జంక్షన్, యాప్రాల్ రోడ్, బైసన్ గేట్, లోతుకుంట జంక్షన్ వైపు వచ్చే వాహనాలను మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు.



మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద

## ఘనంగా మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

దుండిగల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలకు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై మాజీ కారో ్పరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ సౌమ్యశీలి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్‌లో నేడు వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం



శ్రీ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త : మన సంస్కృతి, సంప్రదాయాలను, భారతీయ వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన అవసరం మనందరిపై ఉందని శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ అన్నారు. ఆదివారం నింబోలిఅడ్డలో జరిగిన కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 18న సోమవారం ఉదయం 9 గంటలకు కర్మన్‌ఘాట్ ఏపిఆర్ గార్డెన్స్‌లో జరగనున్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మహబుబాబాద్ జిల్లా కురవికి వెళ్లి శ్రీ వీరభద్రస్వామి కల్యాణాన్ని తిలకించలేకపోయిన భక్తులు ఈ కల్యాణ వేడుకల్లో పాల్గొనడానికి మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్థోజు చక్రపాణి, అర్థోజు ప్రకాష్, మధుసూదన్ చారి, మాధవ్‌చారి, టి.భాస్కర్‌రాజ్‌గౌడ్, ఆర్.రాజేష్‌కుమార్, బి.ఉపేందర్, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పపడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావ్, మోండా కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 17 ప్రభాతవార్త: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నారాయణ గూడలోని కేశవ్ మెమోరియల్ హై స్కూల్‌లో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ వేడుకలకు మాజీ మంత్రి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావ్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సఖీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పేషంట్లకు మందులు, ఆహార పదార్థాలు పంపిణీ



ఆహారాన్ని పంపిణీ చేస్తున్న సఖీ సేవా ఫౌండేషన్ సభ్యులు

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ పరిధిలోని బసవతారక క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ పేషంట్లకు సఖీ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడిసిన్ దుస్తులు పంపిణీ, ఆహార పదార్థాలను పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకుంది. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలోని కెబిఆర్ పార్క్ వద్ద అభ్యాగ్యులకు, అనాధలకు కూడా దుస్తుల పంపిణీతోపాటు, ఆహార పదార్థాలను సఖీ సేవా ఫౌండేషన్ అందజేసింది. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్, సభ్యులు కిరణ్, కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ 7.వ,వార్డు ప్రతినిధులు పాపయ్య యాదవ్ తదితరులు

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు



చార్మినార్, డిసెంబరు 17 ప్రభాతవార్త : చార్మినార్ సమీపంలోని చౌక్ మైదాన్ ఖాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిసెంబరు నెల 23వ తేదీ తేదీ నుంచి జనవరి 16వ తేదీ వరకు శ్రీ వైకుంఠ ఏకాదశి,కరిమ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మందిరం ప్రధాన పూజారి శృంగారం రమణాచార్యులు,అర్చకులు శృంగారం ఆత్రేయ చార్యులు తెలిపారు.శ్రీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం తెల్లవారు జామున 3 గంటలకు స్వామి వారికి అభిషేకం,4 గంటలకు తోమాల సేవ, 6 గంటలకు నేత్ర దర్శనం, హారతి,6.30 గంటలకు స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం,పల్లకి ఊరేగింపు ఆలయ తిరువీధులలో అతి వైభవంగా జరుగుతుందని వారు తెలియజేశారు.ఉదయం 10 గంటలు నుంచి రాత్రి 11 గంటలు వరకు నాద నీరాజనం, సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి 12 గంటలు పవలింపు సేవ తదితర కార్యక్రమాలు జరగనున్నాయని వారు తెలిపారు. 26వ తేదీన నమా ళ్ వార్ పరమ పద మహోత్సవం, జనవరి 14వ తేదీన శ్రీ గోదాదేవి కళ్యాణం,16వ తేదీన కరినోము మహోత్సవం జరుగుతుందని వారు తెలియజేశారు.23వ తేదీ శనివారం జరగనున్న శ్రీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ బాలాజీ మందిరాన్ని అందంగా అలంకరించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



అల్వాల్, డిసెంబరు 17 ప్రభాతవార్త: అర్హులైన లబ్ధిదారులు అందరికి కల్యాణ లక్ష్మీ చెక్కులు అందుతాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం అల్వాల్, వెంకటాపురం డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్‌లు సమక్షంలో ఎమ్మెల్యే చెక్కులు అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ పథకాలు ద్వారా మంజూరైన చెక్కులను దశల వారీగా అంది స్తామని ఆయన వివరించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సమ స్యలు పరిష్కారిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్, నేమూరి శ్రీధర్ గౌడ్, విఎన్ రాజు, కన్నా, సురేష్, వీణ, అనిత పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



అఫ్జల్‌గంజ్ ,డిసెంబర్ 17 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 65వ ఆదివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈసందర్భంగా టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 66 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, భాద్యతలు నేటి యువత,యువకులు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార ్యక్రమంలో బస్తీవాసులు రవీందర్,వెంకటేష్,జి.మహేష్‌గౌడ్, ఆర్.కె.శ్రీనివాస్,వేణు,ప్రవీణ్,శ్రీహరి గౌడ్,ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్.శ్రీనివాస్,జబ్బార్, అబ్దుల్లా,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదరకు కృతజ్ఞతలు

సైఫాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త: ఖాళీగా ఉన్న మొత్తం 7031 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించడం పట్ల తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ జెఏసి హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు జెఏసి నాయకులు బి.వెంకటేష్, సంతోష్ ఆదివారం ఒక ప్రకటన చేస్తూ గత ఆగస్టు మాసంలో 5204 స్టాఫ్ నర్సు ఉద్యోగాల కోసం పరీక్షలు నిర్వహించారని వారు తెలిపారు. కాని మరో 1827 అదనపు పోస్టులకు ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిందన్నారు. దీంతో మొత్తం 7031 పోస్టుల కోసం ఫలితాలు వెలవరించి అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేయగా పూర్తి స్థాయి పోస్టులు భర్తీకి ప్రభుత్వం సుముఖత వక్తం చేసిందని వారు తెలిపారు. 5 రోజుల్లోనే సమస్యను పరిష్కరించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దామోదర రాజనర్సింహకు, ప్రిన్సిపల్ సెక్రటరీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో సిఎంను, మంత్రిని కలిసి ఘనంగా సత్కరించుకుంటామన్నారు.

## వైభవోపేతంగా ఆటా అంతర్జాతీయ సాహితీ సదస్సు-2023

**అమెరికా భారతి త్రైమాసిక వెబ్ పత్రికను ప్రతీనెలా ప్రింట్ పత్రికగా తీసుకురావాలి : ఆచార్య కొలకలూరి ఇనాక్**



సదస్సుల ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న కొలకలూరి ఇనాక్

నాంపల్లి, డిసెంబరు 17 ప్రభాతవార్త : ప్రవాసాంధ్రులుగా అమెరికాకు వెళ్లిన తెలుగువారు తెలుగుభాష, సాహిత్యం, సాంస్కృతిక, సంప్రదాయాలను అక్కడ వారి పిల్లలకు, తెలుగు వారికి అందజేసే ఒక వారధిగా 33ఏళ్లక్రితం ఆటాను ప్రారంభించి అక్కడి వారికందించడం హర్షదా యకమన్న తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి ప్రతీ రెండుసంవత్సరాలకొకసారి అమెరికాలో మహాసభలు నిర్వహించడం, డిసెంబరు నెలలో రెండు మూడువారాలపాటు ఉభయ తెలుగురాష్ట్రాలో పర్యటించి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఆటా సేవలను కొనియాడారు. ఆటా అమెరికాలో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అమెరికా భారతి త్రైమాసిక వెబ్ పత్రికను, మాసపత్రికగా ప్రింట్ మాధ్యమ పత్రికగా తీసుకురావాలని, అందుకు తమ పూర్తి సహాయసహకార ముంటుందని ఆచార్య కొలకలూరి ఇనాక్ సూచించారు. తెలుగుభాష అమెరికాలో నానాటికీ ప్రాచుర్యం పొందుతూ శరవేగంగా వ్యాప్తిచెందుతున్న భాషగా నిలవడం, అందుకు ఆటా సహకారాన్ని శ్లాఘించారు. అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యం లో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆటో కమిటీ లిటరరీ చైర్ వేణు నక్షత్రం నిర్వహణ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ సభాధ్యక్షతన జరిగిన ఆటా అంతర్జాతీయ సాహితీ సదస్సు-2023 ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి, విశిష్ట అతిథులుగా తనికెళ్ళ భరణి, ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని, అధ్యక్షుడు, సంకినేని, రాజేశ్వరరావు, సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో సీఎండి రిజ్వీని సత్కరించిన టీఎస్ ఈఈయు 327 సెక్రటరీ జనరల్ ఇనుగల శ్రీధర్



ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎస్ఏఎం రిజ్వీ ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌథ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఈఈ యూనియన్ 327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎస్ ట్రాన్స్‌కో సెక్రటరీ రమేష్, ఐఎన్‌టియుసీ సీనియర్ నాయకులు సాదం రామకృష్ణరావు, టీఎస్ జెన్‌కో ప్రెసిడెంట్ పి.మాధవ్‌రావు, ఆర్‌పి రాజ్ కుమార్, ఆర్ఎస్ జగన్ మేడ్చల్, సాంబమూర్తి, కరుణాకర్‌రెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సీలం రాజ్ కుమార్ గంగపుత్ర పాల్గొన్నారు.

## అభివృద్ధి పనిచేసే పూర్తి చేసేలా చర్యలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అభినందిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 17 ప్రభాతవార్త: అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్ నగర్ ఎమ్మెల్యేగా 3వ నసారి బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు ఆదివారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు లోకనాథం, అనితా ప్రభాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బిఆర్ఎస్ నాయకులు నవ్యభవానీ, వి.ప్రసాద్, సంపత్, రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

**అయ్యప్ప పూజలోపాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..** సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లోని కీస్ హై స్కూల్‌లో శ్రీధర్మశాస్త్ర భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహ పడిపూజ వేడుకలకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు వెంకట నారాయణ,రాజు, ఎర్రం శ్రీను, ప్రఫుల్, శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 23వ సయ్యద్ యూసఫ్ ఆలీ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

సైఫాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త: 2వ సయ్యద్ యూసఫ్‌ఆలీ పహిల్వాన్ జ్ఞాపకార్థం ఈ నెల 22, 23, 24 తేదీలలో సయ్యద్ యూసఫ్ ఆలీ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను మల్లేపల్లి గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు సయ్యద్‌ఆజామ్ పహిల్వాన్, హైదరాబాద్ అమేచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు శైలేందర్‌సింగ్, కిరణ్‌యాదవ్, నాజర్‌కోలాకి, మహ్మద్ అస్లాం తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో జూనియర్ విభాగంలో 35 కేజీల నుంచి 46 కేజీల బరువు, సీనియర్ విభాగంలో 50 కేజీల నుంచి 96 ప్లస్ సూపర్ హెవీ టైటిల్ వెయిట్‌గల పోటీలు కొనసాగుతాయని వారు వివరించారు.ఈ పోటీల్లో గెలుపొందిన పహిల్వాన్లకు యూసఫ్ ఆలీకేసరి టైటిల్ 75 నుంచి వంద కేజీల విభాగంలో ప్రథమ బహుమతి, బాల్ జూనియర్ కేసరి 55 నుంచి 60 కేజీల విభాగంలో రెండోవ, మూడోవ బహుమతులుగా ట్రాక్ సూట్, మెడల్ సర్టిఫికేట్, ట్రోఫి, కిట్ బ్యాగ్, కాస్ట్యూమ్స్‌లను అందజేస్తామని వారు చెప్పారు.

## పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా నిలుస్తాం : మేయర్



కిస్మత్‌పూర్‌లో జరిగిన పెన్షనర్స్ డే వేడుకల్లో మాట్లాడుతున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 17 ప్రభాతవార్త : దశాబ్దాల పాటు ప్రభుత్వ ఉద్యోగాలు సమర్థవంతంగా నిర్వహించి, పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కార్పొరేషన్‌లోని కిస్మత్‌పూర్ పూర్ణ గార్డెన్‌లో రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రభుత్వ ఉద్యోగులు రెండున్నర, మూడు దశాబ్దాల పాటు ఉద్యోగాలు చేస్తూ, సమాజ వికాసం, అభివృద్ధిలో భాగస్వాములు అవుతారన్నారు. ప్రజా ప్రతినిదుల ఆలోచనలకు అనుగుణంగా ప్రజల ఇబ్బందులను వేగంగా పరిష్కరించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్ ముదిరాజ్, సంగారెడ్డి, నర్సిహ్మాగౌడ్, శంకర్ ముదిరాజ్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్‌రావ్, ఉపాధ్యక్షులు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా ప్రారంభమైన ధనుర్మాసోత్సవాలు

చిక్కడపల్లి, డిసెంబరు 17 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ధనుర్మాస ఉత్సవాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రారంభించారు. 18 నుంచి 22వ తేదీ వరకు పహల్‌పత్తు ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయని, అదే రోజు సాయంత్రం ఆరు గంటలకు 'దేవాలయం ద్వారబంధనము' ఉంటుంది. 23న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. 23 నుంచి 27వరకు రాపత్తు ఉత్సవాలు, 27న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమపదోత్సవం ఉంటుందన్నారు. 2024 జనవరి 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగనాథస్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు.

## వీధి కుక్కలను పట్టుకెళ్లిన డాగ్‌స్క్వాడ్ ప్రతినిధులు



కిస్మత్‌పూర్‌లోని భవానినగర్, ధాత్రి, ఓమ్ నగర్ కాలనీల్లో వీధి కుక్కలను పట్టుకెళ్తున్న సిబ్బంది

నార్సింగి, డిసెంబర్ 17 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్‌లో ఉన్న వీధి కుక్కలను డాగ్ స్క్వాడ్ ప్రతినిధులు పట్టుకెళ్లారు. ఆదివారం ఉదయం భవాని నగర్, ధాత్రి కాలనీ, ఓమ్‌నగర్, సత్యాసాయి కాలనీ తదితర ప్రాంతాలలో డాగ్‌స్క్వాడ్ ప్రతినిధులు బృందాలుగా విడిపోయి 50.వీధి కుక్కలను వలపన్ని పట్టుకున్నారు. వీధి కుక్కల బెడదను తగ్గించాలని ఇటీవల కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ కమీషనర్ శరత్‌చంద్రకు విన్నవించడంతో కమీషనర్ డాగ్ స్క్వాడ్‌ను పంపి వీధి కుక్కలను పట్టుకెళ్లారు. ఇలా పట్టుకెళ్లిన వీధి కుక్కలకు ర్యాబీస్ ఇంజెక్షన్‌లు వేయడంతో పాటు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి తిరిగి ఎక్కడ పట్టుకెళ్లారో అక్కడే వదిలి పెడుతారని కమీషనర్ తెలిపారు. వీధి కుక్కల సంఖ్యను తగ్గించడం కోసమే బండ్లగూడ కార్పొరేషన్‌లో బ్లూక్రాస్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్నామ న్నారు. ఎక్కడ వీధి కుక్కలున్నా వెంటనే మా దృష్టికి తీసుకు వస్తే అక్కడికి వీరిని పంపిస్తామన్నారు. వీధి కుక్కలను పట్టుకెళ్తున్న సంఘటనలను చూసిన స్థానిక కాలనీ వాసులంతా సంతోషంను వ్యక్తం చేశారు. ఇతర కాలనీల్లో వదులుతుండడం వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



ఆకులు రాలే కాలంలో పచ్ఛదనమే కరువాయే! చిటారు కొమ్మలన్నీ శ్వేతవర్ణపు విహంగాలకే కొలువాయే!!

## విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉంది

జీడిమెట్ల, డిసెంబర్ 17, ప్రభాతవార్త : 16 డిసెంబర్ 2023న హైదరాబాద్‌లోని శ్రీరామ్ యూనివర్సల్ స్కూల్‌లో జరిగిన ఆవిష్కార్ రోబోటిక్స్ ఐఆర్‌సి 2023 రోబోటిక్స్ లీగ్‌లో విద్యార్థులు సాధించిన అసాధారణ విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాలకు ప్రాతినిధ్యం వహించిన 14 జట్లలో, ప్రశంసనీయమైన 6 జట్లు ఢిల్లీలో ఫైనల్స్‌కు వెళ్ళేందుకు ఎంపిక చేయబడ్డాయి. చివరి రౌండ్ 2024 జనవరి 12, 13వ తేదీలలో ఢిల్లీలోని సూరజ్మల్ విహార్‌లోని యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో షెడ్యూల్ చేయబడింది. ఏడాదిఇ పొడవునా తమ పిల్లలను రోబోటిక్స్ పోటీలకు పంపడంలో స్థిరంగా ఉన్న తల్లిద ండ్రులకు విఆర్ఎస్ విజె స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## మంత్రిని కలిసిన ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 17ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నూతనంగా భూర్భగనుల శాఖ మంత్రిగా పదవి భాద్యతలను చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శాలువ కప్పి సన్మానించారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు అక్షయకుమార్ దత్

**సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు**



ప్రసంగిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

చిక్కడపల్లి, డిసెంబరు 17 ప్రభాతవార్త: ఆదర్శ ఉపాధ్యాయుడు, అంకితభావం కలిగిన నాయకుడు అక్షయకుమార్ దత్ మరణం ఉపాధ్యాయ ఉద్యమానికేగాక అభ్యుదయ ప్రజా ఉద్యమాలకు కూడా తీరని లోటని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. రిటైర్యే వరకు విద్యార్థులకు, తర్వాత జీవించినంత కాలం ఉపాధ్యాయులకు, ప్రజా ఉద్యమ కార్యకర్తలకు పాఠాలు బోధించిన దత్ తన దేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం ద్వారా మరణించాక కూడా వైద్య విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని ప్రశంసించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యుటిఎఫ్ సీనియర్ నాయకుడు ముదునూరు అక్షయకుమార్ దత్ సంస్మరణ సభ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య అధ్యక్షత వహించగా బివి.రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నమ్మిన ఆదర్శాలను ఆచరించి చూపిన గొప్ప మానవతావాది దత్ అన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ విభాగంలో కీర్తనకు బంగారు పతకం



హైదరాబాద్ డిసెంబరు 17 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రైఫిల్ షూటింగ్ విభాగంలో విద్యారణ్య నగర్ ఫీజీ స్కూల్‌కు చెందిన ఎం.కీర్తన స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు ఈ నెల 15నుంచి 18 వరకు గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సాట్స్ రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో జరిగాయి. ఆదివారం ముగిసిన 10 మీటర్ల హెయిర్ రైఫిల్ షూటింగ్ విభాగంలో కీర్తన 197/200 పాయింట్లను సాధించి అత్యంత ప్రతిభ కనబర్చి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో 27 నుంచి జనవరి 1వ తేదీ వరకు జరిగే జాతీయ స్కూల్‌గేమ్స్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్రజట్టుకు కీర్తన ఎంపికయ్యారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగి జాఈయ యూత్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో చక్కటి ప్రతిభ కనబర్చి భారత యూత్ జట్టు సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు కీర్తన సాధించడం విశేషం. తాను జాతీయ స్థాయి పోటీల్లో రాణించి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు చేస్తానని కీర్తన తెలిపారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## ఆరు హామీలు అమలు చేయడం ఖాయం

### జిల్లా డిసిసి డెలిగేట్ బుగ్గ శ్రావణ్ ముదిరాజ్

**నందిగామ డిసెంబరు17,ప్రభాతవార్త :** ఎన్నికల మేణిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని కచ్చితంగా అమలు చేస్తుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని రంగారెడ్డి జిల్లా డిసిసి డెలిహట్ బుగ్గ శ్రావణ్ ,కాంగ్రెస్ సినియర్ నేత ఆవుల శివశంకర్లు స్పష్టం చేశారు.ఆదివారం నందిగామ మండలం బండోని గూడలో కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య స్వగృహంలో వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గడిల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందన్నారు.ప్రజా రంజక పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. విద్యావేత్త అపార రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచంద్రి,రావులపల్లి శేఖర్,తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప దివ్య నామం.. ఆనందదాయం

### అయ్యప్పకు పూజలు చేసిన ఎంపిటిసి కొమ్ము కృష్ణ



అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కొమ్ము కృష్ణ

**నందిగామ డిసెంబరు17,ప్రభాతవార్త :** నందిగామ మండలంలో ఉన్న శ్రీ మహిమాన్విత అయ్యప్ప స్వామి దేవాలయంలో నందిగామ ఎంపిటిసి జిల్లా ఎంపిటిసిల సఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.జనహృదయనేత అహర్నిశలు, ఎల్లవేళలా షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలు అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కేలా దీవంచమని ఆయన అయ్యప్పను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అయ్యప్ప కరుణ,కృపా,కటాక్షం ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.ఈ పూజ కార్యక్రమంలో చేగూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం,తడకల జంగయ్య,చంద్రం,సందీప్‌ఉన్నారు.

## ఆపద్బాంధవుడు మామిడి శ్యాంసుందర్‌రెడ్డి



శ్యాంసుందర్ రెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ పాండురంగారెడ్డి

**నందిగామ డిసెంబరు17,ప్రభాతవార్త :** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని గట్టెక్కించి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను గెలిపించిన ట్రబుల్ షూటర్,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిని మేకగూడ సర్పంచ్ చింతలపల్లి పాండురంగారెడ్డి అతని మిత్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తన అభిమాన నేతకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమంచి షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసిన మామిడి శ్యాంసుందర్ రెడ్డిని షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలు,కార్యకర్తలు అభిమానులు,ఎన్నటికి మార్చిపోరని మేకగూడ సర్పంచ్ స్పష్టం చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డి స్పందించడంపై హర్షం



మధ్యాహ్న బోజనకార్మికుల సమస్యలపట్ల సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన కార్మికులు

**కందుకూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్తగా కొలువుతీరిన రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న బోజనకార్మికుల అంశం శాసనసభలో మాట్లాడటం హర్షనీయమని మండల మద్యాహ్న బోజనకార్మికులు హర్షం వ్యక్తం చేశారు. అధివారం మండల కేంద్రంలో సిఐటియు మండల శాఖ అధ్యక్షులు బుట్టి బాలరాజ్ అద్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గత పాలకుల ఏలుబడిలో మద్యాహ్న బోజన కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొవలసి వచ్చిందన్నారు. మధ్యాహ్న బోజన కార్మికుల డిమాండ్‌లు కార్మికులకు ఉద్యోగ భద్రత కర్పించాలని, మధ్యాంహ్న బోజనకార్యక్రమాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పగించరాదు, పెరిగిన నితత్యావుసర దరలకు అనుగునంగా బరెజట్ పెంచిఇవ్వాలి, అల్పాహారం దరలకుఅనుగునంగా పెంచిఇవ్వాలి, పాఠశాలలో వంటగదులను ఏర్పటు చేయాలి, పాత్రలు సమకూర్చాలి, వంటగ్యాసు అందించాలన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్క రించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్ తోపాటు అయా అయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**మేడ్చల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధిలోని కండ్లకోయలో గల నీరజ్ ఇంటర్నేషనల్ స్కూల్, నీరజ్ కిండర్ గార్డెన్, ప్రైమరీ స్కూల్ విద్యాసంస్థల వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వయించారు. పాఠశాల ఆవరణలో చేపట్టిన ఈ ఉత్సవంలో విద్యార్థులు పలు ప్రదర్శనలు నిర్వయించారు. అందులో ముఖ్యంగా తెనాలి రామలింగడు అనే అంశంపై నాటకం చేశారు. అందులో తెనాలి కవి తెలివితేటలు, ఆనాటి విజయనగర మహారాజు శ్రీకృష్ణ దేవరాయల ప్రజా పాలన విదానాన్ని విద్యార్థులు కండ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. అదే విదంగా గణేష నృత్య ప్రదర్శన, దశావతారం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నీరజ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి. జ్యోతిరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ బి. గవిష్‌రెడ్డి, నీరజ్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపల్ బి. రాక్షారెడ్డి, సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ ప్రిన్సిపల్ సరితా కుమార్, సన్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ సంగీతా రఘురామ్, నీరజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ ప్రియారెడ్డి, నీరజ్ గార్డెన్, ప్రైమరీ స్కూల్ సెంటర్ హెడ్ సౌజన్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతామందిర్‌లో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ గీతామందిర్‌లో ఆదివారం శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 46వ శ్రీమద్భగవద్గీతా జయంతి సందర్భంగా అఖండ హరేరామ నామ సప్తాహము, 485వ శ్రీ శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞము ఘనంగా నిర్వహించేందుకు శ్రీమద్భగవద్గీతా భక్త సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీసదానంద యోగీశ్వరులు (చింతపండు సంజీవయ్య) ఆశ్వర్యంలో భక్త సమాజం సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం నుంచి ఈనెల 24 వరకు అఖండ హరేరామ నామ సప్తాహము, శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీశివరామ కోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞము, ఋత్విక్కుల హోమం, ఆధ్మాత్మిక ఉపన్యాసములు, కళ్యాణోత్సవం, అష్టోత్తర కలశాభిషేకం, ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 20న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సంకల్పం విష్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, శ్రీలక్ష్మి వెంకటేశ్వర మంటపారాధన, అకల్మషహోమం, అగ్నిప్రతిష్ఠాపనం, అంకురార్పరణ, ఋత్విగ్వరుణం, ధ్వజారోహనం, పంచశయ్యాధివాసం, చతుర్వేదస్వస్తి, నిత్యోపాసన, 21న అష్టోత్తరశతకలశాభిషేకం, లక్ష తులసీ పూజ, 22న ప్రణవ పతాకావిష్కరణ, గీతామందిర్‌లో అఖండ దీపారాధన, వెంకటేశ్వరస్వామికి అభిషేకం, శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞపూజ, సాముహిక గీతాహవనం, 11 గంటలకు శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం, భగవద్గీత కంఠస్థ పోటీ (13వ అధ్యాయం), 23న శివాలయంలో గీతాపారాయణం, సాముహిక గీతాహవనం 11 గంటలకు శ్రీరాధాకృష్ణుల లీలీ కళ్యాణోత్సవం, సాయంత్రం 6 గంటలకు శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం, 24న హరేరామ నామ సప్తాహము, (7వ రోజు) ముగింపు, యజ్ఞపూజ, సాముహిక గీతాహవనం, ఆశీర్వాద ప్రసంగములు, పూర్హాహుతి, స్వామి పుష్పయాగోత్సవము, పవళింపు సేవ తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని భక్త సమాజం సభ్యులు కోరారు.



బడిబయట పిల్లల సర్వేలో పాల్గొన్న సిబ్బంది

## బడిబయట పిల్లల సర్వే.. ఐదుగురు విద్యార్థుల గుర్తింపు

**బొంరాస్‌పేట్,డిసెంబర్17,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో యంగ్ లైవ్స్ ఇండియా సంస్థ అధ్వర్యంలో ఆదివారం బడిబయటి పిల్లల సర్వే నిర్వహించడం జరిగిందని సిఆర్‌పి సోమ్లునాయక్ తెలిపారు.ఈ సర్వేలో మండల కేంద్రంకు చెందిన రాఘవేందర్,తిరుపతి,నరేష్,నర్సిములు,అరుణ్ అనే ఐదుమంది బడిబయట పిల్లలను గుర్తించడం జరిగిందని వీరు 10వ తరగతి పూర్తి చేసిన అనంతరం ఇంటర్ నుండి బడిమానివేయడం జరిగిందన్నారు.బొంరాస్‌పేట్ పాఠశాలలో గ్రూపులుగా చేసివిద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా తప్పకుండా బడిలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో యంగ్ లైన్స్ ఇండియా సంస్థ సిబ్బంది మధవిలత,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్‌కు చేరిన అయోధ్య శ్రీసీతారామచంద్రుల అక్షింతలు



అక్షింతలను అందుకుంటున్న హిందూవాహిని సభ్యులు

**బొంరాస్‌పేట్,డిసెంబర్17,ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం వారి పూజిత అక్షింతల కలశ వితరణ కార్యక్రమం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని బొంరాస్‌పేట్ మండల హిందూవాహిని నాయకులు తెలిపారు.అయోధ్య శ్రీసీతారామచంద్రుల వారి అక్షింతలు బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంకు తీసుకురావడం జరిగిందని అక్కడి నుండి మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీల ద్వార ఇంటింటికి చేరవేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూవాహిని సభ్యులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..



కొండగల్‌లో అక్షింతలను అందుకుంటున్న దృశ్యం

**కొడంగల్,డిసెంబర్17,ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం వారి పూజిత అక్షింతల కలశ వితరణ కార్యక్రమం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని కొడంగల్ మండల హిందూవాహిని,విశ్వహిందూ నాయకులు తెలిపారు. అయోధ్య శ్రీసీతారామచంద్రుల వారి అక్షింతలు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంకు తీసుకురావడం జరిగిందని అక్కడి నుండి మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీల ద్వార ఇంటింటికి చేరవేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని,విశ్వహిందూ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు కొందుర్గు మండల సర్వసభ్య సమావేశం

### పాల్గొనున్న నూతన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబర్ 17, (ప్రభాతవార్త) :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 19వ తేది మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షత ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్పీటీసీ సభ్యురాలు ఎదిరా రాగమ్మలు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేసిన ముస్లీం సోదరులు



అయ్యప ్ప స్వాములకు అన్నప్రసాదం వడ్డిస్తున్న ముస్తఫా

**షాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా అయ్యప్పస్వాములకు తెలంగాణ జాగృతి షాద్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ ఎండీ ముస్తపా ఆదివారం షాబాద్ మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో అయ్యప్పస్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన స్వయంగా వడ్డించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.... మతసామరస్యానికి ప్రతీకగా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు రవీందర్‌గౌడ్, బాల్‌రాజ్, నర్సింలు, గోపాల్, అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రీయ వానరసేన జిల్లా కమిటీలో ఒగ్గు

**ఆమనగల్లు, డిసెంబర్17, ప్రభాతవార్త:** రాష్ట్రీయ వానరసేన రంగారెడ్డి జిల్లా కమిటీలో ఒగ్గు ప్రభాకర్‌కు స్థానం లభించింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు సుంకర ప్రభాకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం జిల్లా ప్రతినిధుల చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు ప్రభాకర్ హిందూ వాదన బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నాడు. దేవాలయాలు, దేవాలయాల భూముల పరిరక్షణకు రాష్ట్రీయ వానరసేన కృషి చేస్తుందన్నారు. ఈసంధర్బంగా ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు అప్పగించిన పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటూ దేవాలయాలు, దేవాలయాల భూముల పరిరక్షణకు పాటు పడుతానని అన్నారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.



నియామకపు పత్రం అందుకుంటున్న ఒగ్గు ప్రభాకర్



శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురంలో చేపట్టిన అక్రమ కట్టడం

## అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని కమిషనర్‌కు ఫిర్యాదు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురంలో అక్రమ కట్టడాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదు. పిఏసిఎస్ సభ్యుడు ప్రతాప్‌రెడ్డి, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న నిర్మాణాలను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 21లోని శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి గ్రామానికి చెందిన ఓ భూస్వామి ప్రహారీ గోడ నిర్మించాడని కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. గతంలో పలు సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సోమవారం వారికి నోటీసులు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములు, నాలా, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంతిరెడ్డి, కృష్ణ, గోవర్థన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ



పెద్దమ్మతల్లి ఆలయ భూమి పూజలో పాల్గొన్న వజ్రేశ్‌యాదవ్, నాయకులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మతల్లి అమ్మవారి దేవాలయానికి ఆదివారం భూమిపూజ చేశారు. శక్తి స్వరూపిణి పెద్దమ్మతల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పూజలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సామల అమర్, సొసైటీ మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇక్బాల్, మాజీ వార్డుసభ్యులు బింగి యుగంధర్‌గౌడ్, నాయకులు ఓం ప్రకాష్, బింగి రాజేందర్‌గౌడ్, బాలరత్నం, లింగం, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు అవగాహన సదస్సు



మల్లికార్జున్‌రావుకు జ్ఞాపికను అందజేస్తున్న డైరక్టర్ క్రిష్టారెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో ఆదివారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై అధ్యాపకులకు అవగాహన సదుస్సు నిర్వహించారు. నల్ల నర్సింహ్మారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసిటియు-అటల్ అనుబంధంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఫర్ సిగ్నల్ ప్రాసెసింగ్ అప్లికేషన్స్‌పై ఈనెల 11 నుంచి 16 వరకు అధ్యాపకులకు అవగాహన సదస్సు జరిపారు. జెఎన్‌టియూ పరిధిలోని అధ్యాపకులుకు నిర్వహించిన సదస్సులో డిఆర్‌డిఓ శాస్త్రవేత డాక్టర్ జి.మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎఐ, ఐఓటీ ద్వారా డిఫెన్స్ కార్యక్రమాలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ సివి. క్రిష్ణారెడ్డి, డీన్ జనార్ధనరాజు, సమన్వయకర్త ఎస్.రవిచంద్, సహ సమన్వయకర్త బి.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



శివారెడ్డిగూడలో అయ్యప్పపూజ నిర్వహిస్తున్న స్వాములు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ ఫంక్షన్‌హాలులో ఆదివారం శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీధర్మశాస్త సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి 18వ నారికేళ మహాపడి పూజ 18వ పడి గురుస్వామి దేశం ప్రభాకర్‌గౌడ్ వైభవంగా నిర్వ హించారు. అయ్యప్పస్వామి శరణుఘోషతో పరిసర ప్రాంతమంతా మారుమోగిపోయింది. అయ్యప్పస్వామి మూర్తిని మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి పంచామృతంతో అభిషేకం చేశారు. సన్నిధానం గురుస్వామి బర్ల అంజనేయులు ఆధ్వర్యంలో అర్చకులు భవాని శంకర్‌లు స్వామి పూజలు జరిపించారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు వచ్చి పూజలో పాల్గొన్నారు. అన ంతరం దీక్షాపరులకు బిక్ష, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## యువకుడి మృతి పట్ల చైర్మన్ సంతాపం

**ఆమనగల్లు, డిసెంబర్17, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని హరిజన వాడకు చెందిన వస్పుల వెంకటేశ్ అనే యువకుడు అనారోగ్యంతో ఆదివారం కన్నుమూసాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామితో కలిసి మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. చైర్మన్ వెంట వస్పుల మానయ్య, భీమయ్యగౌడ్, అశ్విత్, మత్తయ్య, రంజిత్, రాములు,వెంకటేశ్ ఉన్నారు.



వస్పుల వెంకటేశ్ పార్థీవ దేహం వద్ద సంతాపం వ్యక్తం చేస్తున్న చైర్మన్ ఎడ్మ సత్యం



సీనియర్ విశ్రాంత ఉద్యోగులను శాలువలతో సన్మానిస్తున్నా యునియన్ అధ్యక్షులు ధ్వారకనాథ్ తదితరులు

## విశ్రాంత ఉపాధ్యాయుడు భరత్‌రెడ్డికి సన్మానం

**బంట్వారం,డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయుడు భరత్‌డ్డితో పాటు మరికొందరిని ఆదివారం వికారాబాద్ పట్టణంలో యునియన్ అధ్యక్షులు ద్వారకనాథ్‌తో పాటు ఇతరులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... తన జీవితం మంత ప్రజలకు, ప్రభుత్వానికి సేవలందించి బృద్యాప్యంలో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిద ప్రాంతాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యనగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



చైతన్య నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన సభ్యుల బృందంతో స్థానిక నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెములలోని చైతన్య నగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాధవరావు, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీ సభ్యుడు యెరుకల దుర్గారాజు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కొరకు నూతనంగా ఎన్నిక కాబడిన అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. గ్రామ నాయకుడు కోళ్ల యాదగిరి, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్‌లో ఘనంగా ధనుర్మాసపూజలు ప్రారంభం



శ్రీగోధారంగనాయస్వామిని దర్శించుకున్న భక్తులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** దక్షిణాయణం పూరై ఉత్తరాయణం మొదలై ధనుర్మాసం ప్రారంభమయ్యింది. విష్ణు మూర్తికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసంలో నెలరోజుల పాటు విష్ణుమూర్తిని భక్తులు విశేషంగా పూజిస్తారు. శనివారం అర్థరాత్రి నుంచి ప్రారంభమైన ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉండి మకర సంక్రాంతి పర్వదినంతో ముగుస్తుంది. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి జనవరి 16 వరకు ప్రతిరోజు తిరుప్పావై ప్రబంధ సేవాకలం, అరగింపు తీర్థ ప్రసాద ఘోష్టి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా గ్రామస్తులు ఆదివారం ఉదయమే ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నెల రోజుల పాటు నిత్యం ధనుర్మాస పూజల్లో భక్తి, నియమ నిష్ఠలతో పాల్గొంటామని భక్తులు తెలిపారు. ఈనెల 23న ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి సందర్భంగా వైకుంఠ ధ్వారదర్శనం, జనవరి 12న అధ్యయనోత్సవములు ప్రారంభం, 14న నమ్మాళ్వార్ పరమ పదోత్సవం, 15న సంక్రాంతి సందర్భంగా శ్రీగోదారంగనాయకస్వామి కళ్యాణోత్సవం, 16న శ్రీగోదాదేవి (అండాళ్) అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ధనుర్మాస పూజల్లో పాల్గొనాలని ధర్మకర్తలు కోరారు.

## మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి



మహిళలకు ఉచిత శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,డిసెంబరు17,ప్రభాతవార్త:** మహిళలు స్వయం ఉపాధితో రాణించాలని నాగారం కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.ఆదివారం నాగారం మున్సిపాలిటీలోని సత్యనారాయణలోని ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌లో ఎస్‌సి కార్పొరేషన్ ఆద్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళలు ఆర్దికంగా రాణించాలంటే ఇలాంటి శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత ఆర్దికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, ఎన్‌జిఓ అధికారి సుచిత్ర,14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు సాయినాథ్‌గౌడ్,లింగం తదితరులు పాల్గొన్నారు.

## రేపు సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, డిసెంబర్ 17,(ప్రభాతవార్త):** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 19వ తేది మంగళవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఎంపిపి పోతురాజు జంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఓ డాక్టర్ అంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్పిటిసి రాగమ్మ, ముఖ్య అతిథిలుగా పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, మండల ప్రాదేశిక సభ్యులు , సర్పంచ్‌లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని ఆయన సూచించారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి


కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**మల్కాజిగిరి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామని, కాలనీలలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సత్తిరెడ్డినగర్, సత్య రాఘవేంద్రకాలనీ, బీజార్‌నగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. పలు కాలనీలలో వర్షాల కారణంగా వరద నీటితో, డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు, కాలనీలు జలమయం కాకుండా చర్యలు తీసుకుంటామని, సమస్యలన్నింటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకుంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో పాదయాత్ర నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ ఏకే.మురుగేష్, కేబుల్ రమేష్, నవీన్‌యాదవ్, జంగా రాజు, భగవత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


సత్యసాయి స్కూల్ అవార్డుల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్‌ఆర్, కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి, సిఐ శ్రవణ్‌కుమార్, సాయికిరణ్ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తగు శ్రద్ధ తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి హబ్సిగూడ వెంకట్‌రెడ్డినగర్‌లోని సత్యసాయి గ్రూప్ ఆప్ స్కూల్స్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో బిజెపి కార్పొరేటర్లు బండారు శ్రీవాణి,కక్కిరేణి చేతన, సిఐ శ్రవణ్‌కుమార్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఉన్నతంగా చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వంనుంచి చేయూత అందిస్తామన్నారు. పాఠశాల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న సత్యసాయి విద్యాసంస్థల కృషి అభినందనీయమన్నారు. విద్యాసంస్థల చైర్మన్ గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ ఒలంపియాడ్ అబాకస్‌లో పాల్గొన్న విద్యార్థులకు రూ.16వేల బహుమతి అందజేసినట్లు తెలిపారు. కొంతమంది విద్యార్థులు కబడ్డీ, హిందీ పండిట్ పరీక్షలలో మండల స్థాయిలో రాణించినట్లు తెలిపారు. పాఠశాల నుంచి విద్యార్థులు ఎంతో రాణిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జాతీయస్థాయిలో ఒలంపియాడ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థికి రూ. పదివేల బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గడ్డం వెంకట్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల్ని వెంటనే పరిష్కించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్ డిమాండ్ చేశారు. సంక్షేమ సంఘం రాష్ట్ర సదస్సు, సింగరేణి సంస్థ ఆవిర్భవించి 134 సంవత్సరాలు పూర్తి అయ్యిదని, దాదాపు 30, 40 సంవత్సరాలు కష్టపడి సంస్థ అభివృద్ధికి పాటుపడి పదవి విరమణ పొందిన తరువాత విశ్రాంత ఉద్యోగుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస పెన్షన్ రూ.15వేలు ఇవ్వాలని, అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారంకొరకు ఈ నెల 23న అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగు ఆందోళన, తీర్మానాలు, భవిష్యత్ ప్రణాళిక రూపొందించే తదితర కార్యక్రమాలను నాగోల్ డివిజన్ లలితానగర్ కమ్యూనిటీ హాల్ రోడ్ నెం 4 లో జరిగే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు, కార్యవర్గ సభ్యులు గీస కనకయ్య, టి.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేరెడ్‌మెట్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**నేరెడ్‌మెట్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** విద్య నేర్చుకున్న ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తారని మాజీ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం 1989 నాటి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నేరెడ్‌మెట్‌జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ మీరు నేర్చుకున్నటువంటి విద్యాబుద్ధులు ఏవైతే ఉన్నాయో ఈరోజు మీ మీ పిల్లలకి నేర్పించాలని, విద్య ఎప్పటికీ తరిగిపోదని ఖర్చు లేని సంపద ఏదైనా ఉందంటే కేవలం విద్య అని కొనియాడారు. ఉపాధ్యాయుడు వీరప్ప మాట్లాడుతూ విద్యను ఎవరు కూడా దోపిడీ చేయలేనటువంటి అమూల్యమైన సంపద అని సెలవిచ్చారు. తల్లిదండ్రుల తర్వాత రెండవ స్థానాన్ని భర్తీ చేసి సంపద ఎవరికైనా ఉందంటే అది కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే అని కితాబిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి.సత్యనారాయణరావు, ఉపాధ్యాయులు రాములు, బీరప్ప, మోహన్‌బాబు, గోపాల్‌లతో పాటు పూర్వ విద్యార్థిని విద్యార్థులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేశారు.

## మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : బలాల


మహిళలకు కుట్టు మిషన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, డిసెంబరు 17 ప్రభాతవార్త:** మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చావుని డివిజన్‌లోని జిహెచ్‌ఎంసి గుడ్డిబౌలి కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 35మంది మహిళలకు ఉచితంగా సాలర్ కుట్టు మిషన్లను ఎమ్మెల్యే బలాల అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఆత్మవిశ్వాసంతో రాణించాలన్నారు. మహిళల అభ్యున్నతికోసం పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో చావుని డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్, నజియా తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు

**మలక్‌పేట, డిసెంబరు 17 ప్రభాతవార్త:** మలక్‌పేట పల్టాన్‌లోని శ్రీ హరి హర క్షేత్రంలో ధనుర్మాసఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సూగూరు రమేష్ మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలు జనవరి 14వ తేదీవరకు కొనసాగుతాయని తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి రోజు ఉదయం ఆరాధన, అంకారం, ధనుర్మాస అర్చనలు, నివేదన, తిరుప్పావై సేవాకాలము, మంగళ శాసనము, పాశుర విన్నపము, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 23వ తేదీ శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి అభిషేకం, శ్రీ వైకుంఠ ద్వార దర్శనం, జనవరి 11వ తేదీన ధర్మకుడారై పాశురం, గంగాదేవి నీరాటోత్సవం, 108 గంగాళాలతో అక్కాల పడిశల్ ప్రసాద నివేదన, 14వ తేదీ ఆదవారం శ్రీ గోదా కల్యాణం తదితరకార్యక్రమామలను నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. మరిన్న వివరాలకు అర్చకులు శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖరశర్మలను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ జోషి మార్తాంఢరావు, సభ్యులు శెట్టి విజయ్ కుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణుఅగర్వాల్, పారిజాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ


అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**వనస్థలిపురం, డిసెంబరు 17 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 40 రోజులపాటు నిత్యం అయ్యప్ప, శివ, దుర్గామాత భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని శ్రీధర్‌గౌడ్ తెలిపారు. ఆదివారం మామిడి శ్రీనివాస్, సుకుమార్‌లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రవి, సురేష్‌గౌడ్ గురుస్వామి, నగేష్, ఉమేష్‌దాస్, కొత్త శ్రీకాంత్‌గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ ఎస్ఆర్ కళాశాల సమీపంలో కారు ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మణం

**మేడిపల్లి, డిసెంబరు 17 ప్రభాతవార్త :** మేడిపల్లి పరిధిలోని బోడుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్‌కు చెందిన శంబుప్రసాద్, మంజుదేవి కుమారుడు విశాల్ ఎన్ఐటిలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చి బోడుప్పల్‌లో ఉంటూ ర్యాపిడో బైక్ నడుపుతున్నాడు. ఇదే క్రమంలో ఆదివారం విశాల్ ర్యాపిడో బైక్‌తో బోడుప్పల్ ఎస్ఆర్ కళాశాల సమీపంలో రోడ్డు పక్కన నిలబడి ఉండగా మద్యం మత్తులో వచ్చిన కారు డ్రైవర్ కారును అతివేగంగా నడుపుతూ రోడ్డు పక్కన ఆగి ఉన్న విశాల్‌ను ఢీకొట్టాడు. దీంతో స్థానికులు విశాల్ స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని అతనిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వెళ్లేలోగా అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నారా నాగేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్


నాగేశ్వరరావుకు డాక్టరేట్‌ను అందజేస్తున్న మంత్రి సీతక్క

**మలక్‌పేట, డిసెంబరు 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సలహా మండలి సభ్యులు నారా నాగేశ్వరరావు ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్‌ను అందుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయ మేనేజ్‌మెంట్ విభాగంలో సహ అచార్యులైన డాక్టర్ జి.విద్యాసాగర్ రావు పర్యవేక్షణలో దివ్యాంగుల సాధికారత అనే అంశంపై పరిశోధన పూర్తి చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నారా నాగేశ్వరరావుకు డాక్టరేట్‌ను అందజేసారు. అదే విధంగా ఓయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్ వెనుకబడిన తరగతుల ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, రాష్ట్ర వికలాంగుల శాఖ కమిషనర్ శైలజ, కర్నాటక రాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ ఎం.సతీష్ తదితరులు నాగేశ్వరరావును అభినందించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పరిశోధనకు సహకరించిన గైడ్ డాక్టర్ జి.విద్యాసాగర్‌రావు, డీన్ ప్రొఫెసర్ పి.వెంకటయ్య, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రామంతాపూర్‌లో ఉరి వేసుకుని పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**ఉప్పల్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురంకు చెందిన నరసింహాగౌడ్ వృత్తిరీత్యా ఇసుక వ్యాపారి. బతుకుదెరువు కోసం రామంతాపూర్‌కు వచ్చి నివాసం ఉంటున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నిఖిల్‌గౌడ్ 15 స్థానికంగా ఉన్న అమ్మ పాఠశాలలో పదో తరగతి చదువున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా శనివారం తల్లి దండ్రులు శుభకార్యానికి వెళ్లగా, చిన్న కుమారుడు ఇంట్లో ఉన్నట్లు తెలిపారు. నిఖిల్‌గౌడ్ ఇంట్లో ఫ్యాన్‌కు వేరేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు


మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయిషణ్ముఖ నాట్య నిలయం గురువు కుమారి హర్షిని చదలవాడ శిష్య బృందం ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక స్తుతి, శ్లోకములు, వినాయక కౌతం, బ్రహ్మాంజలి, ఆనంద నర్తన, గణపతిమ్, జతి స్వరం, రామదాసు కీర్తన, తారంగం, రామయణ శబ్దం, అలోకయే శ్రీ బాల కృష్ణం, తిల్లాన తదితర అంశాలను కళాకారులు హసిని, హంసిని, శ్రీ నిత్య, శ్లోక, సహస్ర, కార్తీక, స్వానిక, అక్షత, అమృత, ఇషాని, ప్రణవి, అక్షిత తదితరులు తమ ప్రదర్శనలతో మెప్పించారు. కళాకారులను డా.అజిత్ సురవి, మధుకర్‌రావు, మాణిక్యరావును ఘనంగా సత్కరించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## ఫుట్‌పాత్ వ్యాపారాలతో కాలనీవాసుల ఇక్కట్లు - వాహన చోదకుల అగచాట్లు


ఫుట్‌పాత్‌పై ఏర్పాటుచేసిన వ్యాపారాలు

**ఎల్‌బినగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** చైతన్యపురి నుంచి కొత్తపేట వరకు ఉన్న ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా టెలిఫోన్‌కాలనీ, లక్ష్మీ నగర్‌కాలనీ, ప్రభాత్ నగర్‌కాలనీ, మారుతీనగర్, చైతన్యపురి, సాయినగర్ కాలనీవాసులు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరు పట్టించుకోకపోవడంతో గత నెల రోజులుగా జాతీయ రహదారి పక్కన పెద్ద ఎత్తున చిరు వ్యాపారస్తులు స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం పాఠశాల, కళాశాల, ఉద్యోగాలకు, వ్యాపారాలకు వెళ్లే సమయంలో చిరు వ్యాపారస్తుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గత నెలరోజులుగా కొత్తపేట చౌరస్తా నుంచి అష్టలక్ష్మి ఆర్చ్‌చౌరస్తావరకు జాతీయ రహదారి పక్కన, ఫుట్‌పాత్‌లపై వ్యాపారులు తిష్టవేయడం కారణంగా జాతీయ రహదారి వెంట వెళ్లే వాహన చోదకులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. చిరు వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవడంకోసం స్థలాన్ని కేటాయిస్తామని పట్టించుకోకపోవడంతో వారంతా తమ వ్యాపారాలను రోడ్డుపైకి తీసుకువచ్చారు. గత నాలుగు ఐదు రోజులుగా ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేయవద్దని జరిమానాలు విధిస్తుండడం వివాదాస్పదంగా మారుతుంది. అయితే కాలనీల నుంచి బయటికి రాగానే చైతన్యపురి నుంచి అష్టలక్ష్మి ఆర్చివరకు పండ్ల వ్యాపారస్తులు ఇతర చిరు వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు చేయడం వల్ల తాము ఇబ్బందులు పడుతుంటే ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయా కాలనీవాసులు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటు ప్రజలకు అటు చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


కార్పొరేటర్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**వనస్థలిపురం, డిసెంబరు 17 ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా జీవించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్–2 సంక్షేమ సంఘం భవనంలో మమతా ఆసుపత్రి సహకారంతో బిఎం రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు సుభాష్, హజార్, దివ్య, సుస్మిత తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపట్ల తీసుకోవాల్సినజాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు శుబోధ్ శివకుమార్‌ముదిరాజ్, మోహన్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెవైఎం కార్యదర్శి పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌నగర్‌లోని అంబేద్కర్ భవన నిర్మాణ స్థలాన్ని కాపాడాలని సబిత వినతి


సబితా ఇంద్రారెడ్డి వినతిపత్రం అందజేస్తున్న బస్తి వాస్తులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్, సాయిబాబానగర్ కాలనీలో అంబేద్కర్ భావన నిర్మాణం కోసం వదిలిన స్థలం కబ్జా చేయాలని ప్లాన్ చేస్తున్నారని, ఈ స్థలం కాపాడి అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎన్టీఆర్‌నగర్, సాయిబాబానగర్ బస్తీ వాసులు శనివారం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ సాయిబాబానగర్లో గతంలో ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు. అక్కడ ఉన్న స్థలంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రహరీగోడను నిర్మించుకుంటున్నారని, ప్రభుత్వ స్థలంను కబ్జా చేయాలని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అమ్మేందుకు ప్లాన్‌చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించి అధికారులు తగు చర్యలు తీసుకొని, అంబేద్కర్ భవనం కోసం వదిలేసిన స్థలం కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు రమేష్ గౌడ్, చంద్రమౌళి, సూరీ, వెంకటేష్ గౌడ్, గిరి మహారాజు, కిరణ్, కృష్ణ, రవి, కుమార్, మహేందర్, కుమార్, సోములు, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనుల పరిశీలన : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


బాక్స్‌డ్రెయిన్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ పరిధిలోని మెగా ఫంక్షన్‌హాల్ పక్కన జరుగుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వలన పనుల్లో కొంత ఆలస్యం జరిగిందని, అయితే ఎన్నికలు పూర్తయ్యాయి కాబట్టి పనుల్లో వేగంపెంచి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా స్లాబు నిర్మాణం చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, రవి ముదిరాజ్, చీర తిరుమలేష్, యాదిరెడ్డి, నిశికాంత్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో నీటి కులాయి ఏర్పాటు


నల్లాను ప్రారంభిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ కి సంబంధిచిన బోరు మోటార్ తో పాటు కుళాయిలను తన స్వంత నిధులతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో యాభై గజాలలో గత మూడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ సమస్యను స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్యను పట్టించుకోలేదు. అయితే సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బస్తీ పర్యటనకు వచ్చిన చిలుక ఉపేందర్ రెడ్డికి సమస్యను వివరించగా వారు ఎన్నికల అనంతరం సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ చిలుక ఉపేందర్ రెడ్డి తన స్వంత నిధులతో కొత్త త్రీ ఫెజ్ బోరు మోటార్, వైరింగ్, కుళాయిలు ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ ను ఉపయోగంలోకి తీసుకురావడంతో స్థానిక ప్రజలకు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, మమత, సంతోష, జయశ్రీ, రమాదేవి,లక్ష్మి, లావణ్య, కవిత, మాధవి, స్వరూప, రాజునాయక్, విజయ్, భాస్కర్ నాయక్, శ్రావణ్, హరి నాయక్, ప్రేమ్ పాల్గొన్నారు.

## డివిజన్‌లోని దేవాలయాల అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి


ఆలయ పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, డిసెంబరు 17 ప్రభాతవార్త:** దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని ఈస్ట్‌ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం 17వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయ పునర్నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాధికారి జైశంకర బాలగోపాల్, అధ్యక్షుడు కె.వి.అంజయ్య, ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, దామోదర్, నాయకులు కొప్పుల దినేష్, సందీప్, మల్లేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్‌కు విశేష స్పందన: నరేందర్‌రెడ్డి


పరీక్ష పత్రాలు ఆవిష్కరిస్తున్న నరేందర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** భారతదేశ గణిత శాస్త్ర అభివృద్ధికి, గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని కనుగొన్న మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని భారతదేశ గణిత శాస్త్రానికి ఎనలేని కృషి చేశారని, వారి ఆలోచన విధానం చాలా స్ఫూర్తిదాయకమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల వేడుకగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ నిర్వహణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక దృష్టి వహించేవారని, అదే ఆసక్తిని క్రమక్రమేన పెంపొందించుకొని పలు శాస్త్రవేత్తలు చేపట్టినటువంటి పరిశోధనలకు ఆకర్షితులై ప్రత్యేకంగా రామానుజన్ గణితశాస్త్రంలో వివిధ నూతన విషయాలకు బీజం వేశారన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి రామానుజన్ ఆశయాలకనుగుణంగా వారు నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటిస్తూ నూతన విషయాలను తెలుసుకోవాలన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు ఈ నెల 22వ తేదీన నిర్వహించే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నిర్వహించిన పరీక్షలో సుమారు 12,600 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇంతటి అపూర్వస్పందన అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడానికై విశేష కృషి చేసిన విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.